క్లుప్తంగా

ఘనంగా కార్తీకమాస బ్రహ్మోత్సవాలు

భువనగిరిక్రైం : మండల పరిధిలోని సురేంద్రపురిలో శనివారం కార్తీక మాస బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆయల చైర్మన్ కుందా ప్రతిభ, విశ్రాంత ఐఏఎస్ అధికారి బి. లక్ష్మీకాంతం, మేనేజర్ నర్సింహారావు పాల్గొన్నారు.

ఉర్సు ప్రారంభం



ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని పలు దర్గాల వద్ద ఉర్సు శనివారం ప్రారంభమైంది. పట్టణంలోని దర్గా హజరత్ సిరాజోద్దీన్ అవులియా ఖుత్బోద్దీన్ అవులియా ఖాద్రి గంధం ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఫాతేహా అనంతరం ముస్లిం పెద్దలు పూల చాదర్ సమర్పించారు.

ఎమ్మార్పీఎస్ మద్దతు

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు వెంకటేష్, మహేందర్, అంజ య్య, నరేష్, సైదులు, యాదగిరి, ప రమేష్, నర్సయ్య, కిరణ్, వెంటకయ్య, పాండు ఉన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



ఓటు అభ్యర్థిస్తున్న సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ అన్నారు. శనివారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గూడూరు అంజిరెడ్డి, గడ్డం వెంకటేశ్, కోట రాంచంద్రారెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

మోత్కూరు: తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని జామచెట్లబావి, కొండాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దబ్బెటి విజయ, కల్యాణ్ చక్రవర్తి, టి.మేఘారెడ్డి, జి.లక్ష్మీనర్సింహారెడ్డి, రమేష్, కల్వల రాము, శ్రీశైలం, రాజు, శ్రీను పాల్గొన్నారు.

అడ్డగూడూరు : బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రణధీర్‌రెడ్డి,సోమిరెడ్డి పురషోత్తంరెడ్డి, బైరెడ్డి నర్సిరెడ్డి,దాసరి బాలరాజు, అబ్బులు, బోళ్ల భువమ్మ,లక్ష్మి, లోకేష్, పరుశురాములు పాల్గొన్నారు.

కడియం రామచంద్రయ్యను గెలిపించాలని బైక్ ర్యాలీ

అడ్డగూడూరు : తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు కడియం కల్యాణ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కడియం సోమన్న, సోమిరెడ్డి నర్సిరెడ్డి, వెంకన్న,బీరుమల్లు, కుమారస్వామి పాల్గొన్నారు.

మోత్కూరు: తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పాలడుగు గ్రామంలో శనివారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రామచంద్రయ్య కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, మధుసూదన్, ఆరె శ్రీనివాస్, అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత న్యాయ సహాయం

రామన్నపేట : మూడు లక్షలలోపు వార్షిక ఆదాయం కలిగిన పేదలకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం అందించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రదీప్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టికల్ 39ఏ ప్రకారం పౌరులందరికీ సమన్యాయం అందించడం న్యాయసేవాధికార సంస్థ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి చందన, న్యాయవాదులు పి.జగతయ్య, దంతూరి సత్తయ్య, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా



భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ధర్మారెడ్డిపల్లి, వంకమామిడి, దంతూర్, కనుముకుల, జిబ్లక్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల స్ట్రీట్‌కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, రాష్ట్ర నాయకుడు సుర్కంటి రంగారెడ్డి, ఎన్నం శివకుమార్, కృష్ణ, రాజు, శ్రీకాంత్, నాగరాజు, రామాంజనేయులు, హరీష్, శివ, శ్రీనివాస్, నరేశ్, వంశీ పాల్గొన్నారు.

'గూడూరు' గెలుపునకు కృషి చేయాలి

బీబీనగర్: గూడూరు నారాయణరెడ్డి గెలుపునకు కృషి చేయాలని పలువురు బీజేపీ నాయకులు అన్నారు. మండలంలోని శక్తి కేంద్రాల పరిధిలోని రాఘవాపురం, ముగ్దుంపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో శనివారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శక్తి కేంద్రాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, నర్సింగ్‌రావు, జగన్ మోహన్‌రెడ్డి, బాలకృష్ణ, శ్రీశైలం, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

బీజేపీలో పలువురి చేరిక

భువనగిరి : పట్టణంలోని హుస్నేబాద్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దండబోయిన హరినాథ్‌తో పాటు నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాస్కర్ పాల్గొన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ సమక్షంలో సాయిచరణ్ బీజేపీలో చేరారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

భువనగిరి : ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే భువనగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం భువనగిరిలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌కు భువనగిరి సమీపంలో ఉన్నప్పటికీ ఐటీ కంపెనీలు తీసుకురాకపోవడం ఎమ్మెల్యే అసమర్థతకు నిదర్శమన్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే ఐటీ హబ్ ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా, పరోక్షంగా 90వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, వేముల అశోక్, జగన్‌మోహన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, లింగస్వామి, చిక్కా కృష్ణ,చిరిగే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా పాల్గొన్నారు.

నా గెలుపు ఖాయం

మునుగోడు ప్రజలు అభివృద్ధి వైపే నిలుస్తారు

- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తా
- సమస్యలన్నీ పరిష్కారమయ్యాక హుందాగా రాజకీయాల నుంచి తప్పుకుంటా
- రాజగోపాల్‌రెడ్డిని చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది

బీఆర్‌ఎస్ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



'నేను చేసిన అభివృద్ధి' ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల కళ్ల ముందే ఉన్నాయి. మునుగోడు నియోజకవర్గంలో నూటికి నూరుశాతం గెలుపు నాదే. ఈ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ప్రధానంగా ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తా'నని అంటున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

\- చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గంలో 2014కు ముందు జరిగిన అభివృద్ధి, ఆ తర్వాత జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్న ప్రజలు నాకు ఓటు వేయాలని ఎప్పుడో నిర్ణయించుకున్నారు. గెలుపుపై నాకు ఎలాంటి అనుమానం లేదు. 2018లో నేను ఓటమి చెందిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. ఈ వ్యత్యాసాన్ని గుర్తించిన ప్రజలు ప్రస్తుతం నా వెంటే నడుస్తున్నారు. 2022 ఉప ఎన్నిక విజయం తర్వాత నియోజకవర్గానికి రూ.570 కోట్ల నిధులు తీసుకువచ్చా. ఇప్పటికే సగం వరకు పనులు పూర్తవ్వగా మిగిలావి వివిధ దశల్లో ఉన్నాయి.

కాంట్రాక్టుల కోసం పార్టీలు మారుతుండు..

తన అవసరాలు, పరిస్థితులకు అనుగుణంగా రంగులు మార్చడంలో ఊసరవెల్లి ఎంతో దిట్ట. అలాంటి ఊసరవెల్లి సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని చూసి సిగ్గుపడుతోంది. అప్పుడు రూ.18 వేల కోట్ల కాంట్రాక్టుల కోసం బీజేపీలో చేరాడు. ఇప్పుడు కర్నాటకలో కాంట్రాక్టుల కోసం కాంగ్రెస్‌లోకి వచ్చాడు. సొంత ప్రయోజనమే తప్పిస్తే ప్రజల బాగోగులు ఆయనకు పట్టవు. సీఎం కేసీఆర్‌ను గద్దె దించుతా.. గజ్వేల్, కామారెడ్డిల్లో ఓడిస్తా అంటున్న రాజగోపాల్‌రెడ్డి స్థిరత్వం లేని వ్యక్తి. మునుగోడులో చెల్లని రూపాయి వేరే ప్రాంతాల్లో ఎలా చెల్లుతుంది. ఆయనవన్నీ అహంకారపు మాటలే.

ప్రాజెక్టులు పూర్తి చేస్తా..

ఈ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ప్రధానంగా ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తా. నా విజన్ ప్రకారం రానున్న ఐదేళ్లలో అన్ని మండలాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రాజకీయాల నుంచి హుందాగా తప్పుకోవాలని భావిస్తున్నాను. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు, దూషణలు మంచివికావు. హుందాగా వ్యవహరించాలి. రాజగోపాల్‌రెడ్డి నాపై వ్యక్తిగతంగా దూషణలు చేస్తున్నాడు. సంస్కారం ఉన్న వ్యక్తిగా వాటిని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాను. అహంకారంతో విర్రవీగితే ప్రజలు కర్రు కాల్చి వాతపెడుతారు.

మునుగోడు ప్రజలు చైతన్యవంతులు..

చైతన్యవంతులైన మునుగోడు ప్రజలు అభివృద్ధి వైపే నిలుస్తారు. దానికి నిదర్శనమే 2022 ఉప ఎన్నిక ఫలితం. ఈ ఎన్నికల్లోనూ ప్రజలంతా నిండు మనస్సుతో ఆశీర్వదించి నన్ను గెలిపించడం ఖాయం. త్రిముఖ పోరులో ప్రతిపక్షాలు రెండో స్థానం కోసం మాత్రమే పోరాడుతున్నాయి.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

- బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

తుర్కపల్లి: డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మాధాపూర్, ధర్మారం, రామోజీనాయక్ తండా, గొల్లగూడెం, పల్లెపహాడ్, బబ్లునాయక్ తండా, రాంపూర్, సంగ్యా తండా, ముల్కలపల్లి, తుర్కపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ మాఫియా ముఠా నాయకులకు ఓటు వేస్తే దోచుకుంటారన్నారు తండాలను గ్రామ పపంచాయతీలుగా ఏర్పాటు చేసి ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. బీజేపీ సర్కార్‌తోనే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మోదీ సర్కార్‌తోనే గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందుతాయన్నారు.



మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రమేష్, సైదులు, యాట పెంటయ్య, రాజుగౌడ్, నర్సింహులు, రాంచందర్, చత్రునాయక్, నరేందర్‌నాయక్, రమేశ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

ఆలేరురూరల్ : అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ గండమళ్ల అశోక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజర్‌కావడంతో నామమాత్రంగానే నిర్వహించి ముగించారు. సమావేశానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. అధికారుల పనితీరుపై సర్పంచ్‌లు నిలదీస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జ్ఞానప్రకాష్, ఆరె ప్రశాంత్, నరేందర్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



బొమ్మలరామారం : ప్రచారంలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని కంచల్ తండా, తిమ్మాపూర్, బోయిని పల్లి, చందు తండా, రాముని తండా, రామస్వామి తండా, కోమటికుంట తండాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజలందరూ కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేసీఆర్ బూటకపు మాటలతో ప్రజలను నిండా ముంచుతున్నాడన్నారు. పేపర్ లీకులతో నిరుద్యోగుల ఉసురు తగిలి బీఆర్‌ఎస్ కాలగర్భంలో కలిసిపోతుందన్నారు. ఎన్నికల స్టంటులో భాగంగా కేసీఆర్ చేపట్టిన బీసీ బంధు, గృహ లక్ష్మి పథకాలు అందని ద్రాక్షగానే మారయన్నారు. పదేళ్లుగా తెలంగాణ సంపదను దోచుకుంటున్న కేసీఆర్‌ను పాలనకు అంతం పలకాలన్నారు. బంగారు తెలంగాణ చేస్తానన్నా కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు మయంగా చేసుకున్నాడన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. తిమ్మాపూర్ సర్పంచ్ పల్లె ఇందిర బాల్‌నర్సయ్య గౌడ్ బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మోకు మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ ఎర్వ హేమంత్ రెడ్డి, శ్రీహరి నాయక్, రామిడి జంగారెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు ధనావత్ సునీత, జేఏసీ కన్వీనర్ రాజమల్లా రెడ్డి, లక్ష్మణ్ నా యక్, తిరుమల కవితా వెంకటేష్‌గౌడ్, యంజాల కళ, రాంపల్లి మహేష్‌గౌడ్, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, మర్రి క్రిష్టారెడ్డి, భగవంత రెడ్డి, గోలిపల్లి కృష్ణారెడ్డి, గట్టయ్య, శ్రీకాంత్, లింగం,ఆగంరెడ్డి, యావపూర్ రాజు నాయక్, మాందాల రామస్వామి, రాజేష్ పైలెట్, శ్రీహరి నాయక్, కల్పనా వెంకటేష్, ఈశ్వర్, శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, గిరి, సురేష్, ప్రేమ్‌రెడ్డి, మల్లేష్, శ్రీశైలం, రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయాలి



ప్రచారం నిర్వహిస్తున్న చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రామన్నపేటలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేసి ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం రామన్నపేట మండల కేంద్రంతో పాటు లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాల్లో రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌తో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగాలంటే తిరిగి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, సర్పంచ్ ఉప్పు ప్రకాష్, బత్తుల శంకరయ్య, గొరిగె నర్సింహ, బందెల రాములు, సాల్వేరు అశోక్, పోతరాజు సాయి, జాడ సంతోష్, ఎస్‌కే చాంద్, మిర్యాల మల్లేశం,పొడిచేటి కిషన్, ఎండీ ఆమేర్, బత్తిని మహేష్, కొండల్‌రెడ్డి, వీరస్వామి, అనంతచారి, నర్సింహ, గోపాల్, సత్యనారాయణ, వెంకయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మసీ దినోత్సవం

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం 62వ జాతీయ ఫార్మసీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన 1కే రన్‌ను కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రోగుల భద్రతలో ఫార్మసిస్టులు తీసుకోవాల్సిన జాగ్రత్తపై వివరించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి, క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ సరిత, రాజీవ్, రవికృష్ణ, ఇస్మాయిల్, నాగరాజు, అమర్‌నాథ్, ప్రియాంక, పావని, సలేహా, మహేష్, అహ్మద్, అనిత, భానుసుధ, మౌనిక, అమూల్య పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, అవినాష్, వినయ్, విశాల్ రెడ్డి, హరీష్, గణేష్, సతీష్, నవీన్, సత్యసాయి, యాదేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ ప్రతిజ్ఞ

భువనగిరి : ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సూర్యనారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ.మణిపాల్‌రెడ్డి, సీహెచ్ నవీన్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు పి.వెంకటేష్, శిరీష పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలి



భువనగిరి : ప్రచారంలో భాగంగా టీ చేసి పోస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఇందిరానగర్, రామ్‌నగర్, పోచమ్మవాడ, ఎల్బీనగర్, వంజరివాడ, బహార్‌పేట్‌లతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంస్కారం లేని స్థానికేతర ఎమ్మెల్యే భువనగిరికి అవసరం లేదన్నారు. యువతకు ఉద్యోగాలు లేవు, ప్రజలకు కొత్త రేషన్‌కార్డులు లేవన్నారు. ఇళ్లు లేని పేదప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానన్న తెలంగాణ సర్కార్ మాటలకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రచారంలో సీపీఐ, టీడీపీ, బీఎస్పీ, వైఎస్సార్‌టీపీ నాయకులు పాల్గొన్నారు. మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్లు కుక్కదువ్వ లతశ్రీ, ఫతేమహ్మద్ కాంగ్రెస్‌లో చేరారు.

మార్నింగ్ వాక్‌లో ..

పట్టణంలో మార్నింగ్ వాక్ చేసిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ టీస్టాల్ వద్ద అందరికి టీ చేసి పోశారు.

కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని గెలిపించాలి

వలిగొండ : మండల కేంద్రంతోపాటు మండలంలోని సంగం, వర్కట్ పల్లి, గోకారం, మొగిలిపాక, వేములకొండ, ఆరూర్, నాతాళ్లగూడెం, పహిల్వాన్‌పురం, మల్లెపల్లి గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలివాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బాతరాజు ఉమా బాల్ నర్సింహ, లక్ష్మి, ఝాన్సీ, నీరజ, ఉలిపె మల్లేశం, బద్దం సంజీవ రెడ్డి, రసూల్ , పల్లెర్ల సుధాకర్, పోలేపాక జానకీరాములు, మస్కు నర్సింహ, రాములు, రాం బాబు, సత్తి రెడ్డి, నర్సింహ, నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలోని 6వ వార్డులో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం మాట్లాడుతూ సమష్టిగా పనిచేసి ఈ సారి భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, పొట్టబత్తిని యాదగిరి, తంగెళ్ల మల్లేశ్, చెక్క తిరుమలేశ్, నవీన్, సాయి, హరీష్, కుసుమ, నితిన్, రవిశంకర్, మెరుగు గణేశ్, భరత్ పలువురు నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రోడ్ షోను జయప్రదం చేయాలి

మోత్కూరు: భువనగిరి పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న రోడ్ షోను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు, వామపక్ష అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో పానుగుల రమేష్, చంద్రయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

వలిగొండ : బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని నాతాళ్లగూడెం, సాయిరెడ్డిగూడెం, మాందాపురం గ్రామాల్లో పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మండలంలోని కేర్చిపల్లిలో ఆయన కూతురు మన్విత రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో తుమ్మల వెంకట్ రెడ్డి, పలుసం రమేష్, అంజిరెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, నర్సింహ, పబ్బు శ్రీనివాస్, మోటే నర్సింహ, మంజుల పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు శనివారం బీఆర్‌ఎస్ జిల్లా యువ నాయకుడు ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉడుత గణేష్, స్వామి, క్రాంతికుమార్ పాల్గొన్నారు.



భువనగిరి : ప్రచారం నిర్వహిస్తున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణ కేంద్రంలోని 7వ వార్డుతో పాటు ముక్తాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండు మధు, కొంగరి కృష్ణ, దారెడ్డి మంజుల వేణురెడ్డి, బాలచంద్రం, దారెడ్డి మల్లారెడ్డి, రాజిరెడ్డి, కొండమడుగు రోషన్, సీత శ్రవన్, దొడ్డమోని ప్రభాకర్, సీత భవాని, కృష్ణ, సృజన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

ఆలేరురూరల్ : మైనార్టీల సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, బొట్ల పరమేశ్వర్, పుట్ట మల్లేషం, మధార్, రియాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మితే మోసపోతాం

యాదగిరిగుట్ట : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను నమ్మితే మోసపోతామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో బొమ్మలరామారం మండలం తిర్మలగిరి మాజీ సర్పంచ్ తెల్జీరి నర్సింహ, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు దేవసోత్ శానూరు, ఉపాధ్యక్షుడు నూనవత్ సధన్, ప్రధాన కార్యదర్శి ధరావత్ వినోద్, ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురానికి చెందిన సంగపాక బాలనర్సయ్య, రవి, రాంచందర్, యాదగిరి, నగేష్, రాజాపేట మండలం నమిలేకు చెందిన మోతే భిక్షపతి, భద్రయ్య, పెద్దఎల్లయ్య, పత్తి వెంకటయ్య, వానరాసి జాన్, దొప్పెల్లికి చెందిన పల్సం సుభాష్, మద్దెల శివ, బాలగోని మహేష్, మునిగోటి సంపత్ తదితరులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకులు సూధగాని హరిశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

గొంగిడి మహేందర్‌రెడ్డి వాహనం తనిఖీ

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని కప్రాయపల్లి చెక్‌పోస్టు వద్ద శనివారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి వాహనాన్ని ఎస్ఎస్‌టీ టీం, పోలీసులు తనిఖీ చేశారు. వాహన తనిఖీకి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకరించినట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మోత్కూరు: మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన సన్ రైజ్ యూత్ నాయకులు శనివారం సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో సన్ రైజ్ యూత్ నాయకులు ఈదులకంటి నాగరాజు, ఏపూరి మహేష్, కమ్మంపాటి మత్స్యగిరిలు ఉన్నారు. అభివృద్ధిని చూసి చేరుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొల్లు రమేష్, గౌరవాధ్యక్షుడు కేమిడి సైదులు, ఉపసర్పంచ్ కేమిడి మల్లేష్, మడిగె శేఖర్, చేబెల్లి నవీన్, నిమ్మల రమేష్, కొల్లు మత్స్యగిరి, కమ్మంపాటి రాము, శివ పాల్గొన్నారు.